
ఈనాడు బాపట్ల

శనివారం నవంబరు 7, 2026

ప్రతి రైతును ఆదుకుంటాం



వరి పంట తీవ్రంగా దెబ్బతిందని సీఎంకు వివరిస్తున్న రైతులు

✦ నల్లమడ వాగు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా

✦ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

బాపట్ల, న్యూస్‌టుడే

'సీ'ఎం గారు.. మీరు నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టుతో ఎల్‌నినో పరిస్థితుల్లోనూ కృష్ణా డెల్టాకు నీరంది వరి సాగు చేశాం. పంట పాలుపోసుకుని కంకులు ఏర్పడుతున్న దశలో మురసు తుపాను వచ్చి నల్లమడ వాగు వరదతో ముంపు బారినపడి మూడ్రోజులుగా మునిగి ఉండటంతో కుళ్లిపోతోంది. ఎకరాకు రూ.40 వేలకు పైగా పెట్టుబడి పెట్టాం. తుపాను తుడిచి పెట్టేసింది. గతేడాది మొంథా తుపానుకు పంట నష్టపోయాం. నల్లమడ వాగుకు ఏటా వస్తున్న వరదలతో పంటలు దెబ్బతిని అప్పుల పాలవుతున్నాం. వాగును ఆధునికీకరించి కట్టలు పటిష్ఠం చేసి ముంపు సమస్య నుంచి పంటలను కాపాడాలి' అని బాపట్ల మండలం జమ్ములపాలెం, జిల్లెళ్లమూడి రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి విజ్ఞప్తి చేశారు. మురసు తుపానుకు నల్లమడ వాగు పొంగి వరదకు దెబ్బతిన్న పంటల పరిశీలనకు జిల్లెళ్లమూడి వద్దకు సీఎం శుక్రవారం వచ్చారు. తొలుత జిల్లెళ్లమూడి వంతెన వద్ద నల్లమడ వాగు, కట్టలకు గండ్లు పడి పంట పొలాలు మునిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. తుపాను ప్రభావంతో 18 గంటల వ్యవధిలో 33 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసి పల్నాడు నుంచి ఓగేరు, నక్కవాగుల ద్వారా భారీగా వరద వచ్చి నల్లమడ వాగు ఉప్పొంగింది. కొమ్మమూరు కాలువలోకి వరద ముంచెత్తి కట్టలు తెగి.. గండ్లు పడి వేల ఎకరాల్లో పంటలు నీట మునిగి తీవ్ర నష్టం జరిగినట్లు ఛాయాచిత్రాల ద్వారా జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం సీఎం చంద్రబాబుకు వివరించారు. సీఎం వంతెనపై నడుచుకుంటూ రైతుల వద్దకొచ్చారు. వరదకు దెబ్బతిన్న వరి పైరును రైతులు సుధారాణి, నాగరాజు, కాలేషావలి, రాఘవరావు చూపించారు. వాగులో పూడిక తీయించాలని, కట్టల ఎత్తు పెంచి గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వంతెన వద్ద రేటూరు మురుగుకాలువ అవుట్‌లెట్‌లో గేట్లు పెట్టకపోవడంతో నల్లమడ వాగులో నుంచి వరద ఎదురు ప్రవహించి నాలుగు వేల ఎకరాలకుపైగా వరి పంట నీటి మునిగి నష్టపోయామని రైతులు వివరించారు. దీనిపై జల వనరుల శాఖ ఎస్ఈని సీఎం వివరణ కోరారు. ఎస్ఈ చెప్పిన సమాధానంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. అవుట్‌లెట్ వద్ద గేట్లు వేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.



జిల్లెళ్లమూడి వద్ద నల్లమడ వాగును పరిశీలిస్తున్న సీఎం



తుపాన్ నష్టాన్ని ఛాయాచిత్రాల ద్వారా ముఖ్యమంత్రికి వివరిస్తున్న జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం

రెట్టింపు స్థాయిలో వరద.. అందువల్లే భారీ నష్టం

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నల్లమడ వాగు గరిష్ఠ వరద నీటి ప్రవాహ సామర్థ్యం 22 వేల క్యూసెక్కులేనని, మురసు తుపానుతో కురిసిన భారీవర్షాలతో 47 వేల నుంచి 50 వేల క్యూసెక్కుల వరద ఆకస్మికంగా వచ్చిందని తెలిపారు. రెండు రెట్ల వరద పోటెత్తడంతో గండ్లు పడి పంట నష్టం భారీగా జరిగిందన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పంట బీమా పరిహారం అందేలా చూస్తామన్నారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి 50 వేల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా రూ.వెయ్యి కోట్లతో నల్లమడ వాగు ఆధునికీకరణ పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణను శనివారంలోగా చేపట్టాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లా రెడ్డిని ఆదేశించారు. సీఎం వెంట జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, బాపట్ల, పర్చూరు, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఏలూరి సాంబశివరావు, రామాంజనేయులు, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్‌వర్మ ఉన్నారు.

ఆధునికీకరణ పనుల డిజైన్లో మార్పులు

50 వేల క్యూసెక్కుల వరద తట్టుకునేలా 200 మీటర్లకు విస్తరించాలని ప్రణాళిక

బాపట్ల, న్యూస్‌టుడే: నల్లమడ వాగు ఆధునికీకరణ పనుల డిజైన్‌లో జలవనరుల శాఖ అధికారులు మార్పు చేశారు. గతంలో 37 వేల క్యూసెక్కులను తట్టుకునేలా ప్రాజెక్టుకు డిజైన్ చేశారు. మురసు తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు వాగులో 47 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించింది. సముద్రంలో నల్లమడ వాగు కలిసే పొగురు వద్ద 50 వేల క్యూసెక్కుల నీరు వచ్చింది. ఈ నేపథ్యంలో పాత డిజైన్‌ను మార్చాలని నిర్ణయించినట్లు ఎస్ఈ వెంకటరత్నం తెలిపారు. వాగులో వరద, ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి 154 మీటర్ల (500 సీ వాల్యూ) నుంచి 200 మీటర్లకు (650 సీ వాల్యూ) విస్తరించాలని ప్రతిపాదనలు రూపొందించారు. 700 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. భూసేకరణ, వాగు ఆధునికీకరణ పనులు పూర్తి చేయడానికి రూ.998 కోట్లు కావాలని అంచనా వేసి, ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తున్నారు.



కుప్పకూలిన 220 కేవీ టవర్

తుపాను గాలుల ధాటికి ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్తు సరఫరా నిమిత్తం నియోజకవర్గ కేంద్రం పర్చూరుకు సమీపాన ఏర్పాటుచేసిన 220 కేవీ టవర్ కూలిపోయింది. ఈదురుగాలులకు భారీ టవర్ కూలడం తామెప్పుడూ చూడలేదని విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. టవర్‌తోపాటు పలు స్తంభాలకు ఉన్న తీగలు తెగిపడ్డాయి. ఎంతో పటిష్ఠంగా నిర్మించిన టవర్ కుప్పకూలడంపై ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, పర్చూరు (మార్టూరు)

చీరాలలో తెదేపా విజయభేరి

● త్రిముఖ పోటీలో కూటమిదే గెలుపు ● ఛైర్‌పర్సన్ అభ్యర్థికి 6,408 ఓట్ల మెజారిటీ

చీరాల, చీరాల అర్బన్, పేరాల, న్యూస్‌టుడే: చీరాల పురపాలక సంఘం ఎన్నికల్లో తెదేపా విజయభేరి మోగించింది. త్రిముఖ పోరులో నువ్వానేనా అన్నట్లు ప్రచారం సాగించినా.. చివరికి తెదేపా ఘన విజయం సొంతం చేసుకుంది. ప్రత్యక్ష పద్ధతిలో జరిగిన ఛైర్‌పర్సన్ ఎన్నికలో తెదేపా అభ్యర్థి యెరిచర్ల హనీస్పందన 6,408 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ప్రత్యర్థి పార్టీలు వైకాపా, కాంగ్రెస్ గట్టిపోటీ ఇవ్వలేకపోయాయి. మొత్తం 44 వార్డు కౌన్సిలర్ స్థానాలకు జరిగిన పోరులో తెదేపా-22, జనసేన-2, భాజపా-1, కాంగ్రెస్-10, వైకాపా-8, స్వతంత్ర అభ్యర్థి ఒకరు చొప్పున విజయం సాధించారు.

పురపాలక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా తనదైన శైలిలో ఎమ్మెల్యే కొండయ్య ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో తిరిగి ఓటర్లను కలుసుకోవడంతోపాటు మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాలను సైతం తిప్పికొట్టారు. త్రిముఖ పోటీ కావడంతో పార్టీ శ్రేణులను సమన్వయపరిచి ప్రణాళికాబద్ధంగా పనిచేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుండటంతో ప్రజలు తమవైపే ఉన్నారని కూటమి నాయకులు తెలిపారు.



ఎమ్మెల్యే కొండయ్యతో ఛైర్‌పర్సన్ అభ్యర్థి హనీ స్పందన

తొలి నుంచి ఆధిక్యం

తొలి రౌండ్ నుంచి ఛైర్‌పర్సన్ తెదేపా అభ్యర్థి ఆధిక్యం చాటారు. నాలుగు రౌండ్లలో 21,883 ఓట్లు వచ్చాయి. తొలి రౌండ్‌లో 6,235, రెండో 6,023, మూడో రౌండ్ 6,229, నాలుగో రౌండ్‌లో 3,356 ఓట్లు ఖైవసం చేసుకున్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరం

మున్సిపల్ పోరులో విజయాన్ని సొంతం చేసుకోవడంతో తెలుగు తమ్ముళ్లు ఆనందంగా ఉన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటైన తర్వాత తొలిసారి సొంతంగా తెదేపా ఛైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకుంది. అలాగే వార్డుల్లోనూ అధిక స్థానాలు సాధించడంతో మిఠాయిలు పంచుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు 13,722 దరఖాస్తులు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే : కృష్ణా, గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల నమోదు ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. సెప్టెంబరు నెలాఖరున షెడ్యూల్ ప్రకటించి.. ఓటరు నమోదుకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ గడువు నవంబరు 6న ముగిసింది. 2021 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 13,505 మంది ఓటర్లుగా నమోదైన విషయం తెలిసిందే. ప్రస్తుతం చేపట్టిన ఓటర్ల నమోదు ప్రక్రియలో ఓటు నమోదుకు 13,722 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిని అధికారులు పరిశీలించి.. అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించనున్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో 2027 మార్చి నెలలో ఎన్నికలు జరగనున్నాయి. బాపట్ల జిల్లాలో 2021 ఎన్నికల్లో 1,242 మంది ఓటర్లు ఉండగా.. ప్రస్తుతం 1,064 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకున్నారు.

PUBLIC NOTICE Dt: 06/11/2026

Our client is intending to enter into a Sale Transaction with – Sri. Kadiyala Vamshi Krishna, son of Koteswara Rao Kadiyala, aged about 49 years, resident of Flat No.710, My Home Jewel, Madinaguda, Serilingampally, Hyderabad, Telangana-500 049; who is offering to sell the following lands –

Land in Sy.No.101-1, 109/3,110/1 and 111 Nagireddypally Village, Veligandla Mandal, Markapur District, admeasuring to an extent of **Ac.17-41 Cents**; having purchased the same vide Sale Deed Nos. 3918/2015, 2976/2015 and 231/2021 registered on the file of Sub Registrar office at Kanigiri. **SCHEUDLE OF PROPERTY- I**

All that the piece and parcel of agricultural land, admeasuring to an extent of Ac.06-50 Cents vide Sale Deed No: 231/2021 Dt:11/01/2021 situated at Nagireddypally Village, Veligandla Mandal, Markapur District, and bounded by:

Sy No.	Extent (Ac.Cents)	NORTH	SOUTH	EAST	WEST
101-1	06-50	Kadiyala Vamshi Krishna Bhoomi, Konthavaraku Others Land	Survey No.100	Others Land	Survey No.110

SCHEUDLE OF PROPERTY- II

All that the piece and parcel of agricultural land, admeasuring to an extent of Ac.2.95 Cents vide Sale Deed No: 391/2015 Dt:11/01/2021 situated at Nagireddypally Village, Veligandla Mandal, Markapur District, and bounded by:

Sy No.	Extent (Ac.cents)	NORTH	SOUTH	EAST	WEST
109/3	2.95	Yadamakanti Venkata Kondaiah Gari Bhoomi	Na Thaluka Bhoomi	Na Thaluka Bhoomi	Na Thaluka Bhoomi

SCHEUDLE OF PROPERTY- III

All that the piece and parcel of agricultural land, admeasuring to an extent of total Ac.7.96 Cents vide Sale Deed No: 2976/2015 Dt:11/01/2021 situated at Nagireddypally Village, Veligandla Mandal, Markapur District, and bounded by:

Sy No.	Extent (Ac.cents)	NORTH	SOUTH	EAST	WEST
110/1	1.06	Na Thaluka Bhoomi	Gidda Guravaiah Vagirala Bhoomi	Gidda Guravaiah Vagirala Bhoomi	Na Thaluka Bhoomi
111	3.45	Yadamakanti Venkata Kondaiah Gari Bhoomi	Na Thaluka Bhoomi	Na Thaluka Bhoomi	Patha Kottu Narayana Gari Bhoomi
111	3.45	Patha Kottu Narayana Gari Bhoomi	Na Thaluka Bhoomi	Na Thaluka Bhoomi	Patha Kottu Narayana Gari Bhoomi

Therefore, my client as part of their Due Diligence is causing this Public Notice, on the principle of '*Caveat Emptor*' to put the public on notice in regard to this transaction, so as to rule out any third-party claims on the schedule land.

If any Person(s), Institution(s) and Statutory Authority(s), Company(s), Trust (s), or any other legal or juristic persons has got any legal objection; right; title; possession; interest(s); mortgage(s); lien(s); easements; leases or licenses; charges; attachments; or any sort of claims or intending, to oppose, this Sale transaction, as against the Schedule Properties admeasuring to a total extent of ***Ac.17-41 cents pertaining to Survey No: 101-1, 109/3, 110/1 and 111 of Nagireddypally Village*** Veligandla Mandal, Markapuram District, shall approach the undersigned, with appropriate valid and legal documents, within Seven (7) days from the date of, publication of this public notice, either in person (or) by issuing their reply/ response in writing, or via email to the undersigned. If no objections are received within the above stipulated time, it would be deemed that, there are no claims and objections, from any person(s) or entities/authorities, enabling, my client to proceed with the contemplated Sale transaction, by completing the registration process of the Sale Deed in my client's favor. Any subsequent claim(s) or objection(s) shall not be entertained and they shall not bind my client.

Kasuganti Lakshman Kumar, Advocate,
15th Floor, Kapil Towers, Nanakramguda, Hyderabad - 500 032 Mob: 9848526860 or 9848129022
Email: naresh@kapiltowers.com or secretarial@kapilgroup.com

బ్యాంక్ ఆఫ్ బరోడా | తెనాలి బ్రాంచి

Bank of Baroda B119

డి.నెం.7-6-12, లెక్చరర్స్ కాలనీ, ప్రకాశం రోడ్, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522 201. ఫోన్ నెం.08644-225978 E-Mail: tenali@bankofbaroda.co.in

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 8(6) & 9(1) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) &9(1) లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) **నిర్ణాణాత్మకంగా స్వాధీనము** చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" మరియు "సహాయం లేకుండా"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ కలవకొల్లు పెద్దయ్య, తండ్రి: శ్రీ కలవకొల్లు రోశయ్య, హెచ్. నెం: 10-14/3-36, మల్లికార్జునపేట, బలరామయ్య వీధి, విజయవాడ, కృష్ణాజిల్లా-520001 మరియు **శ్రీ కలవకొల్లు పెద్దయ్య,** తండ్రి: శ్రీ కలవకొల్లు రోశయ్య, డి.నెం:481-బి1, డి.నెం:7-121, యడ్లపల్లి గ్రామ పంచాయతీ, చుండూరు మండలం, బాపట్ల జిల్లా, (పాత గుంటూరు జిల్లా)-522211.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి: ది. 24.05.2025 నాటికి రూ.36,50,441.52 (అక్షరాలా ముప్పై ఆరు లక్షల యాభై వేల నాలుగు వందల నలభై ఒక్క రుపాయలు మరియు యాభై రెండు పైసలు మాత్రమే) + **25.05.2025** నుండి వర్తింపజేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే, వసూలయ్యే తేదీ వరకు.

స్థిరాస్తి యొక్క వివరములు

(శ్రీ కలవకొల్లు పెద్దయ్య, తండ్రి: శ్రీ కలవకొల్లు రోశయ్య గారి చేత తాకట్టు పెట్టబడింది)

బాపట్ల జిల్లా, తెనాలి-వెస్ట్ సబ్-రిజిస్ట్రీ, చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో యడ్లపల్లి గ్రామం యొక్క డి.నెం.481-బి1 లో పాత డోర్ నెం.7-12, కొత్త డోర్ నెం. 7-121, అసెసెమెంట్ నెం.1255 లో 185.00 చదరపు గజాల విస్తీర్ణం గల నివాస స్థలము. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ గోడ పక్కన ఉన్న దాసరి సుధాకర్ రావు గారి ఆస్తి - 36.6 అడుగులు, **పడమర:** జంపని సామ్రాజ్యం మొదలైన వారి సంయుక్త బాట - 36.6 అడుగులు, **దక్షిణం:** ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ గోడ పక్కన ఉన్న దాసరి వెంకటేశ్వర్లు గారి ఆస్తి - 45-5 అడుగులు, **ఉత్తరం:** బాట పక్కన ఆకుల నీటి కోసం వదిలిన కాంపౌండ్ గోడ పక్కన ఉన్న ఆస్తి - 45-5 అడుగులు. ఈ హద్దుల మధ్య 185.00 చదరపు గజాలు లేదా 154.84 చదరపు మీటర్ల నివాస స్థలము, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుతో కూడిన ఆర్‌సిసి భవనం మరియు దానిలోని అన్ని అమరికలు, అన్ని సులభ హక్కులతో సహా.

రిజర్వు ధర: రూ. 34,65,000/- **ధరావత్తు: రూ. 3,46,500/-** **బిడ్ పెంపుదల: రూ. 20,000/-**

ఈ-వేలం తేది & సమయం: 26-11-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు

వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: **16-11-2026** నుండి **21-11-2026,** ఉ॥ **10.00** గం॥ల నుండి సా॥ **5.00** గం॥ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్‌తో మాత్రమే)

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: **https://bankofbaroda.bank.in/e-auction.htm** మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ **https://baanknet.com** నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క **మొబైల్ నెం. 8977513983** నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: తెనాలి, తేది: 06.11.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

PUBLIC NOTICE Dt: 06/11/2026

Our client is intending to enter into a Sale Transaction with – Smt. Yellam Shiva Naga Jyothi, wife of Yellam Vijay, aged about 69 years, resident of H.No. 3-2B-18/109/9 Flat No.202, Amulya Apartments, Rajendranagar, Guntur, Andhra Pradesh 522 006; who is offering to sell the following lands –

Land in Sy.No.201/2, 204, 207/2, 208/2, and 209/3 situated in Nagireddypally Village, Veligandla Mandal, Markapur District admeasuring to an extent of **Ac.27-84 Cents**; having purchased the same vide Sale Deed Nos. 3922/2015, registered on the file of Sub Registrar office at Kanigiri. **SCHEUDLE OF PROPERTY- I**

All that the piece and parcel of agricultural land, admeasuring to an extent of Ac.27-84 Cents vide Sale Deed No: 3922/2015 Dt:02/07/2015 situated at Nagireddypally Village, Veligandla Mandal, Markapur District (old Prakasham District), and bounded by:

Sy No.	Extent (Ac.cents)	East	South	West	North
201/2	2.52	Pilli Venkataiaha Gari Bhoomi	Madathala Jarraiah Gari Bhoomi	Cheruvu	Cheruvu
204	14.34	Desireddy Pedda Malakondaiah Vagirala Bhoomi	Na Thaluka Bhoomi	Road	Madathala Venkata Kondaiah Vagirala Bhoomi
207/2	3.65	Desireddy Pedda Malakondaiah Vagirala Bhoomi	Bhoomireddy Pichaiah Gari Bhoomi	Na Thaluka Bhoomi	Na Thaluka Bhoomi
208/2	4.73	OAK Entertainment Vari Bhoomi	Beedu Bhoomi	Vanka	Na Thaluka Bhoomi
209/3	2.60	Road	Thammineni Peddi Reddy Gari Bhoomi	Bhoomireddy Pitchaiah Gari Bhoomi	Venkata Kondaiah Gari Bhoomi

Therefore, my client as part of their Due Diligence is causing this Public Notice, on the principle of 'Caveat Emptor' to put the public on notice in regard to this transaction, so as to rule out any third-party claims on the schedule land.

If any Person(s), Institution(s) and Statutory Authority(s), Company(s), Trust (s), or any other legal or juristic persons has got any legal objection; right; title; possession; interest(s); mortgage(s); lien(s); easements; leases or licenses; charges; attachments; or any sort of claims or intending, to oppose, this Sale transaction, as against the Schedule Properties admeasuring to a total extent of ***Ac.27-84 cents pertaining to Survey Numbers mentioned above of Nagireddypally Village*** Veligandla Mandal, Markapuram District, shall approach the undersigned, with appropriate valid and legal documents, within Seven (7) days from the date of, publication of this public notice, either in person (or) by issuing their reply/ response in writing, or via email to the undersigned. If no objections are received within the above stipulated time, it would be deemed that, there are no claims and objections, from any person(s) or entities/authorities, enabling, my client to proceed with the contemplated Sale transaction, by completing the registration process of the Sale Deed in my client's favor. Any subsequent claim(s) or objection(s) shall not be entertained and they shall not bind my client.

Kasuganti Lakshman Kumar, Advocate,
15th Floor, Kapil Towers, Nanakramguda, Hyderabad - 500 032 Mob: 9848526860 or 9848129022
Email: naresh@kapiltowers.com or secretarial@kapilgroup.com

PUBLIC NOTICE Dt: 06/11/2026

Our client is intending to enter into a Sale Transaction with – Smt. Muppavarapu Lakshmi Vara Prasunamba, wife of Muppavarapu Lakshmi Narayana, aged about 75 years, resident of D.No. 15-345, Sivalayam Metla Bazar, YSR Tadigadapa Municipality, Vijayawada, Andhra Pradesh 520 007; who is offering to sell the following lands –

Land in Sy.No.98, 99, 107, 234, 237, 242/1, 246/3, 248/3 and 250 Situated in Nagireddypally Village, Veligandla Mandal, Markapur District admeasuring to an extent of **Ac.26-99 Cents**; having purchased the same vide Sale Deed Nos. 3921/2015, registered on the file of Sub Registrar office at Kanigiri. **SCHEUDLE OF PROPERTY- I**

All that the piece and parcel of agricultural land, admeasuring to an extent of Ac.26-99 Cents vide Sale Deed No: 3921/2015 Dt:02/07/2015 situated at Nagireddypally Village, Veligandla Mandal, Markapur District (old Prakasham District), and bounded by:

Sy No.	Extent (Ac.cents)	East	South	West	North
98	4.22	Jammalamadaka Venkataramaiah Vagirala Bhoomi	Vanka	Shaik Nagur Saheb Gari Bhoomi	Na Thaluka Bhoomi
99	5.36	Jammalamadaka Venkataramaiah Vagirala Bhoomi	Na Thaluka Bhoomi	Sidda Bojjaiah Guru Swamy Garla Bhoomi	Botlupalle Thirupathaiah Vagirala Bhoomi
107	1.27	Gidda Bojjaiah Gari Bhoomi	Gidda Bojjaiah Gari Bhoomi	Na Thaluka Bhoomi	Desireddy Thirupathaiah Bhoomi
234	0.75	Surasani Venkateswarlu Gari Bhoomi	Surasani Pedda Venkata Narayana gari Bhoomi	Thamatam Chinna Brahmaiah Gari Bhoomi	Meesala Sreenu Vagirala Bhoomi
237	3.54	Kamepalli Guruvaiah Vagirala Bhoomi	Surasani Pedda Narayana Gari Bhoomi	Bandi Road	Madathala Konda Reddy Bhoomi
242/1	2.12	Sikam Krishna Reddy Vagirala Bhoomi	Meesala Rathaiah Vagirala Bhoomi	Kamayapalli Guravaiah Gari Bhoomi	Shaik Khaja Hussain Gari Bhoomi
246/3	5.53	Gorimella Rajaiah Vagirala Bhoomi	Mithikela Chinna Lingaiah Gari Bhoomi	Meesala Rathaiah Vagirala Bhoomi	Surasarani Venkateswarlu Gari Bhoomi
248/3	1.22	Bhoomi Reddy Pitchaiah Gari Bhoomi	Andhra Malakondaiah Gari Bhoomi	Road	Rajaiah Vagirala Bhoomi
250	2.98	Na Thaluka Bhoomi	Venkata Kondaiah Gari Bhoomi	Rajaiah Gari Bhoomi	Madathala Suryanarayana Bhoomi

Therefore, my client as part of their Due Diligence is causing this Public Notice, on the principle of 'Caveat Emptor' to put the public on notice in regard to this transaction, so as to rule out any third-party claims on the schedule land.

If any Person(s), Institution(s) and Statutory Authority(s), Company(s), Trust (s), or any other legal or juristic persons has got any legal objection; right; title; possession; interest(s); mortgage(s); lien(s); easements; leases or licenses; charges; attachments; or any sort of claims or intending, to oppose, this Sale transaction, as against the Schedule Properties admeasuring to a total extent of Ac.26-99 cents pertaining to Survey Numbers mentioned above of Nagireddypally Village Veligandla Mandal, Markapuram District, shall approach the undersigned, with appropriate valid and legal documents, within Seven (7) days from the date of, publication of this public notice, either in person (or) by issuing their reply/ response in writing, or via email to the undersigned. If no objections are received within the above stipulated time, it would be deemed that, there are no claims and objections, from any person(s) or entities/authorities, enabling, my client to proceed with the contemplated Sale transaction, by completing the registration process of the Sale Deed in my client's favor. Any subsequent claim(s) or objection(s) shall not be entertained and they shall not bind my client.

Kasuganti Lakshman Kumar, Advocate,
15th Floor, Kapil Towers, Nanakramguda, Hyderabad - 500 032 Mob: 9848526860 or 9848129022
Email: naresh@kapiltowers.com or secretarial@kapilgroup.com